# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 10 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 327 | పేజీలు 05 | వెల : 6/-


## పాలన పరుగులు తీయాలి

**అధికారుల బదిలీలకు తొలి ప్రాధాన్యత**

**సీఎం, డిప్యూటీ సీఎంల ఆకాంక్ష**

**ప్రణాళికలు సిద్ధం చేసిన రేవంత్ సర్కార్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
నెలరోజులు వరుసగా అన్ని ప్రభుత్వ శాఖలపైనా సమీక్షలు. ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే సమీక్షలు. జిల్లా మంత్రుల అధ్యక్షతన అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వరుస సమావేశాల నిర్వహణ. అభివృద్ధి-సంక్షేమం జోడెద్దుల బండిలా పరుగులు తీయాలి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్ణయించారు. దానిలో భాగంగా ఆదివారం ఉప ముఖ్య మంత్రి అధ్యక్షతన మధిరలో సమీక్ష సమావేశం కూడా నిర్వహించారు. ఈనెల 12, 13 తేదీల్లో ఖమ్మం జిల్లాలో సమీక్షా సమావేశాలు జరపాలని నిర్ణయించారు. దీనికి కూడా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరవుతారని ఆయన కార్యాలయం ఆదివారం తెలిపింది. ఎలక్షన్ కోడ్ ముగియడంతో రేవంత్ సర్కార్ పాలనపై దృష్టి కేంద్రీకరించింది. రాష్ట్ర స్థాయిలో అన్ని శాఖల పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిస్థాయి సమీక్షలు చేయనున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. ఏండ్ల తరబడి ఒకే పోస్ట్‌లో పాతుకుపోయిన అధికారుల బదిలీల ప్రక్రియను తొలి దశలో చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ మేరకు వచ్చే వారంలో అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ భారీగా బదిలీలు జరుగుతాయనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక అధికారుల పనితీరుపై ప్రతి నెలా నివేదికలు, సమీక్షలు చేయాలని కూడా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈనెల 9న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీ కార్యాచరణ ప్రారంభమైంది. ఈనెలాఖరు నాటికి ఈ ప్రక్రియ ముగియనుంది. మరోవైపు ఆరు గ్యారెంటీల అమలుపై ప్రధానంగా దృష్టి పెట్టి, దానికి అవసరమైన ఆర్థికాభివృద్ధిని రాబట్టుకోవాలని భావిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లుల మంజూరును అమల్లోకి తెచ్చారు. స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమం- అభివృద్ధి జోడెద్ల బండి తరహాలో పాలనను ముందుకు తీసుకెళ్లాలని సీఎం, డిప్యూటీ సీఎం భావిస్తున్నారని ఆయా కార్యాలయాలు తెలిపాయి.

### 12 ,13న ఖమ్మంలో సమీక్ష

నీళ్లు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ఖమ్మం జిల్లాలో ఇందిరా, రాజు

మిగతా 5లో..

- మంత్రులుగా 72 మంది
- అతిథులుగా ఏడు దేశాల అధినేతలు..
- తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు
- 30 మందికి క్యాబినెట్ హెూదా
- స్వతంత్ర హెూదాలో మరో ఐదుగురు

## ముచ్చటగా మూడోసారి కొలువైన మోదీ ప్రభుత్వం...



“ పధానమంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో ముచ్చటగా మూడోసారి ‘మోదీ ప్రభుత్వం’ కొలువుదీరింది. మోదీ రికార్డు స్థాయిలో 3వ సారి ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నరేంద్ర మోదీతో పాటు మంత్రి మండలిని ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో వరుసగా మూడు సార్లు భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రికార్డును మోదీ సమానం చేశారు. ఇక మోదీతో పాటు మొత్తం 72 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. ”





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

### మంత్రులుగా 72 మంది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో ముచ్చటగా మూడోసారి ‘మోదీ 3.0 ప్రభుత్వం’ కొలువుదీరింది. మోదీ రికార్డు స్థాయిలో 3వ సారి ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నరేంద్ర మోదీతో పాటు మంత్రి మండలిని ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో వరుసగా మూడు సార్లు భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రికార్డును మోదీ సమానం చేశారు. ఇక మోదీతో పాటు మొత్తం 72 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. మోదీ 3.0 ప్రభుత్వంలో 30 మంది కేబినెట్ మంత్రులు, 5 మంది స్వతంత్ర మంత్రులు, 36 మంది సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరి పోర్ట్‌ఫోలియోలను తర్వాత ప్రకటించనున్నారు.
సామాజిక సమీకరణాల పరంగా చూస్తే కేంద్ర మంత్రి మండలిలో మొత్తం 27 మంది ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) వారికి స్థానం కల్పించారు. 10 మంది ఎస్సీలు, 5 మంది ఎస్టీలు, 5 మంది మైనారిటీ వర్గాలకు చెందినవారు ఉన్నారు. ఇక రికార్డు స్థాయిలో 18 మంది సీనియర్ మంత్రులు ప్రధాన మంత్రిత్వ శాఖలను నిర్వర్తించనున్నారు.

### మంత్రుల జాబితా ఇదే..

బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఆరుసార్లు ఎంపీ జుయల్ ఓరం, బీజేపీ గుజరాత్ చీఫ్ సీఆర్ పాటిల్ ప్రధాని మోదీ కేబినెట్‌లో కొత్తగా చేరారు. ఇక ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ఉన్న జితిన్ ప్రసాద్, కర్ణాటక మాజీ మంత్రి వీ.సోమన్న సహాయ మంత్రిగా కొత్తగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఎస్ జైశంకర్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, ప్రహ్లాద్ జోషి, జ్యోతిరాదిత్య సింధియా, అశ్వినీ వైష్ణవ్, కిరెన్ రిజిజు, ధర్మేంద్ర ప్రధాన్, సర్బానంద సింగ్, జీ.భూపేందర్ రాజ్ యాదవ్, షెకావత్, జీ.కిషన్ రెడ్డి, బండి సంజయ్, తదితరులు ప్రమాణస్వీకారం చేసినవారి జాబితలో ఉన్నారు.

### ఎన్డీయే మిత్రపక్షాల నుంచి వీరే..

ఎన్డీయే మిత్రపక్షాల నుంచి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసినవారి విషయానికి వస్తే.. ఎల్‌జేపీ (రామ్‌విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్, జేడీ(ఎస్) నేత హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థాన్ అవామ్ మోర్చా వ్యవస్థాపకుడు జితన్ రామ్ మాంఝీ, జేడీ(యూ) నేత రాజీవ్ రంజన్ అకా లలన్ సింగ్, టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేబినెట్ హెూదా కలిగిన కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక జితేంద్ర సింగ్, రాందాస్ అథవాలే, నిత్యానంద రాయ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, శ్రీపాద్ నాయక్, రావ్ ఇంద్రజిత్ సింగ్, క్రిషన్ పాల్ గుర్జార్ సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బుల్దానా ఎంపీ ప్రతాప్‌రావు జాదవ్, టీడీపీ ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, ఆర్ఎల్‌డీ చీఫ్ చీఫ్ జయంత్ చౌద, అప్నాదళ్ ఎంపీ అనుప్రియా పటేల్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు.

### తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు..

తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం ఐదుగురు కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఏపీ నుంచి శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు,

మిగతా 5లో..

## ప్రశాంతంగా గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
తెలంగాణ గ్రూ ప్1 ప్రిలిమినరీ రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 897 పరీక్షా కేం ద్రా ల్లో ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి మ ధ్యాహ్నం 1గంటల దాకా పరీక్ష జరిగింది. ఒక్క నిమి షం నిబంధనతో చాలామంది పరీక్ష రాలేకపోయా రు. పది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆ లస్యంగా వచ్చినా అభ్యర్థుల్ని నిర్వాహకులు లోపలికి అనుమతించలేదు. దీంతో చాలామంది ని రాశతో వెనుదిరిగారు. ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్1 ఉద్యోగ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన సంగ తి తెలిసిందే. గతంలో రెండు సార్లు రద్దైన ప్రిలిమినరీ రాత పరీక్షను ఎట్టకేలకు ఆదివారం నిర్వహించారు. కమిషన్ తొలిసారిగా 2022 ఏప్రిల్‌లో గ్రూ ప్1 నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ తర్వాత అదే ఏడాది అక్టోబర్‌లో ప్రిలిమ్స్ నిర్వహించి మెయిన్ పరీక్షలకు 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. అయితే ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంతో ఆ పరీక్ష ను కమిషన్ రద్దు చేసింది. ఆ తర్వాత గతేడాది జూ న్ 11న రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించగా నిర్వహణ ప్రక్రియలో లోపాలు జరిగాయంటూ కొంద రు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో ఆ పరీక్షను రద్దు చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. తాజా గా అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం కమిషన్ ను ప్రక్షాళన చేపట్టి కొత్తగా 60 గ్రూప్1 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. దీంతో




కమిషన్ ఈ ఏ డాది ఫిబ్రవరిలో కొత్తగా 563 గ్రూప్1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది.

మిగతా 5లో..

## అక్షర కృషీవలునికి కన్నీటి వీడ్కోలు..



2లో..

TIMES OF VARTHA (09-06-24)ff_times of varha main (13-2).qxd 6/10/2024 7:28 AM Page 2



# ఘనంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొట్టే వేణు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ....**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి,బాగ్ అమీర్ వాస్తవ్యులైన, వివేకానంద నగర్ 122 డివిజన్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొట్టే వేణు పుట్టిన రోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది,ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ,కొట్టే వేణును శాల్వ తో సత్కరించి,కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని నిండు నూరేళ్ల ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశీర్వదించడం జరిగింది,ఈ కార్యక్రమంలో వీరితో పాటు కె.విట్టల్,తెల్ల.లోకేశ్వర్ పాల్గొని కేక్ తినిపించి,జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు

# కల్వకుర్తి ఎమ్మెల్యేను కలిసిన కాచాపూర్ యువకులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డిని కలిశారు. ఈ మేరకు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేశారు. హైదరాబాదులోని ఆయన నివాసానికి వెళ్లి కలిచారు. అనంతరం పలు సమస్యలపై ఎమ్మెల్యేతో వారు చర్చించారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డిని కలిసిన వారిలో సంతోష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజనర్సింహారెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రామోజీరావుకు ఘనంగా నివాళులు అర్పించిన వర్ని మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా నందు రామోజీ ఫిల్మ్ సిటీ,ఈనాడు గ్రూప్స్ అధినేత రామోజీరావు కి ఘనంగా నివాళులు అర్పించడం జర్గింది.ఈ సందర్భంగా అయినా చేసిన సేవలను స్మరించికోవడం జర్గింది.ఈ కార్యక్రమం లో వర్ని మండల ఎంపీపీ మేక వీర్రాజు,వర్ని మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సురేష్ బాబా,జకోర పిఎసిఎస్ చైర్మన్ దశరథ్,వర్ని మాజీ పిఎసిఎస్ చైర్మన్ నేమని వీర్రాజు (బుజ్జి),జలల్పూర్ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్,వాకిల్పారం మాజీ సర్పంచ్ రాంబాబు,సుద్దులం మాజీ సర్పంచ్ పీరాజీ నాయక్,దామినేని నాగేశ్వరావు, మాజీ టౌన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ పాటిల్,సీనియర్ నాయకులు గజీరం,వర్ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ రెడ్డి,జలల్పూర్ మాజీ సర్పంచ్ అన్నం సాయిలు, మాజీ ఎంపీటీసీ బాల్సింగ్,సీనియర్ నాయకులు హనుమగౌడ్ ,చందూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిందర్,బొజ్జ శ్రీను,నర్సింహులు,చారి,ఒడ్డివినోద్, నేమని రఘు, దయానంద్, ముక్తార్,వంశీ,వర్ని,చందూర్,మండల మైనారిటీ నాయకులు హైమద్, బషీర్, చందా వినోద్ ,కుమార్,నిఖిల్ ,అథర్ గ్రామప్రజలు,పాల్గొన్నారు.

# అక్షర కృషీవలునికి కన్నీటి వీడ్కోలు





**తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో రామోజీ అంతిమ సంస్కారాలు**

**అంతిమ సంస్కారాలకు హాజరై పాడే మోసిన చంద్రబాబు**

**రామోజీ ఫిలిం సిటీ లోని స్మృతి వనంలో అంతిమ సంస్కారాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఆ శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందిన ఈనాడు సంస్థల అధినేత పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీరావు (87) అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంచనాలతో ఆయన నివాసం నుండి రామోజీ ఫిలిం సిటీ లోని రామోజీ సంస్థల కార్యాలయాల మీదుగా స్మృతి వనం వరకు అంతిమయాత్ర కొనసాగించి కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య అంతిమ సంస్కారాలు నిర్వహించారు.బాధాతప్త హృదయాలతో రామోజీ కి అంతిమ వీడ్కోలు పలికారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు,ఆయన కుమారుడు లోకేష్ రామోజీ పాడెను స్వయంగా మోయడం జరిగింది. రామోజీరావు కుమారుడు కిరణ్ సాంప్రదాయ బద్ధంగా తండ్రి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ సినీ రంగాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు రామోజీ గ్రూప్ సంస్థల ఉద్యోగులు బరువెక్కిన హృదయాలతో కన్నీటి వీడ్కోలు పలికారు. అక్షర సూర్యునికి అశ్రునివాళి అంటూ పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. ఉద్యోగ జీవితం ఇచ్చిన అన్నదాతకు ఆయా విభాగాల ఉద్యోగులు ఇక సెలవంటూ ఘనంగా నివాళు లర్పించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తామంటూ నినదించారు. రామోజీరావు మృతితో భారత మీడియా రంగం ఒక దిగ్గజాన్ని కోల్పోయిందని, పత్రికా రంగం సినీ పరిశ్రమపై రామోజీ చెరగని ముద్ర వేశారని, భారత పత్రిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన దాశనీకుడని, రామోజీ మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు అని జర్నలిజం ఎలక్ట్రానిక్ మీడియా వ్యాపార రంగాలకు ఆయన విశిష్టమైన సేవలను అందించారని పలువురు ప్రముఖులు కొనియాడారు. రామోజీరావు బతికుండగానే ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లి శివారులో ప్రత్యేకంగా స్మృతి వనం నిర్మించుకోగా ఆదివారం అక్కడే ఆయన అంత్యక్రియలను పూర్తి చేశారు. ఈటీవీ సీఈఓ బాపినీడు,ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ నాగేశ్వరరావు పాడే మోశారు.తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, నారా భువనేశ్వరి,మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు బారాస నాయకులు,టిడిపి నాయకులు ప్రముఖ దర్శకులు బోయపాటి శ్రీను,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మల్రెడ్డి రాంరెడ్డి, ప్రముఖ సినీ నటులు మురళీమోహన్,తొట్టెంపూడి వేణు, రవిబాబు,సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ, జయప్రకాశ్ నారాయణ,ఎల్ రమణ, మర్రి శశిధర్ రెడ్డి రామోజీ రావు బంధువులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి అంతిమ వీడ్కోలు పలికారు.

# సేవా గుణానికి మారుపేరుగా నిలిచిన ఆర్టీసీ ఉద్యోగులు

**నిషిత అనే విద్యార్థిని కి సమయం తక్కువగా ఉండడంతో కాచిగూడ డిపో మేనేజర్ రఘు తన కారులో పరీక్షా కేంద్రానికి..**

**డిపో మేనేజర్ రఘు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజెసిన నిషిత...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సేవా గుణానికి మారుపేరుగా నిలిచిన తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు మరోసారి వారి సేవా తత్పరతని చాటుకున్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రాసే విద్యార్థుల కోసం టీజీఎస్ ఆర్ ట్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా అబిడ్స్ లో విధులు నిర్వహిస్తున్న కాచిగూడ డిపో మేనేజర్ రఘు , వారి సిబ్బంది ఉదయం 9:45 నిమిషాల సమయంలో నిషిత అనే విద్యార్థిని జీడిమెట్ల నుండి గ్రూప్ వన్ పరీక్ష రాయడానికి అబిడ్స్ దగ్గర బస్సు దిగింది. కానీ తాను రాయాల్సిన పరీక్ష కేంద్రం ప్రగతి మహా విద్యాలయం సుల్తాన్ బజార్ అడ్రస్ లో ఉన్నది. ఆ విద్యార్థిని బస్ కోసం వేచి చూస్తూ ఆందోళన చెందుతుండగా అక్కడ విధులు నిర్వహిస్తున్న కాచిగూడ డిపో మేనేజర్ రఘు విషయం తెలుసుకొని పరీక్షా కేంద్రానికి అనుమతించే సమయం తక్కువగా ఉండడం చేత ఆ విద్యార్థిని నిషితాని తమ కారులో పరీక్షా కేంద్రానికి తీసుకొని వెళ్లారు. ప్రత్యేక చొరవ చూపి తనని పరీక్షా కేంద్రానికి సమయానికి తీసుకువెళ్లినందుకు నిషిత డిపో మేనేజర్ రఘు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసింది. తదుపరి విషయం తెలుసుకున్న నిషిత భర్త ఫోన్ కాల్ లో కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రగతి మహా విద్యాలయం కాలేజీలో విధులు నిర్వహిస్తున్న సుల్తాన్ బజార్ పోలీస్ సిబ్బంది కూడా విషయం తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థినిని పరీక్షా కేంద్రానికి చేరవేసినందుకు కాచిగూడ డిపో మేనేజర్, వారి సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు...

# ఏడవ వార్డ్ కౌన్సిలర్ ఉప్పరి సరిత నర్సు గొండ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డ్ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సు గొండ మాతృమూర్తి మాజీ బాన్సువాడ గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు, ఉప్పరి గారి పోశవ్వ(88) అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభాపతి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఉదయం సంగమేశ్వర్ కాలనీలో గల ఉప్పరి గారి సరిత నర్సుగొండ కుటుంబాన్ని పరామర్శించి, పోషవ్వ భౌతిక కాయం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని, వ్యక్తం చేశారు. ఆమె లేని లోటును తట్టుకునే శక్తి యుక్తులు వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. అయిన వెంటనే బాన్సువాడ సొసైటీ అధ్యక్షుడు ఎర్వాల కృష్ణారెడ్డి, రైతుబంధు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, బారాస బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస తో పాటు సహచర కౌన్సిలర్లు, బారాస నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**నిబంధనల అమలుపై నిశిత పరిశీలన**

**77.49 శాతం మంది హాజరు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాణిక్ బండార్ సమీపంలో గల కాకతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలతో పాటు, ఎస్.ఆర్ కాలేజీలో కొనసాగుతున్న గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించబడిన ఇన్విజిలేటర్లను పిలిపించి, బయో-మెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. అభ్యర్థుల హాల్ టికెట్లను ఆధార్ వంటి గుర్తింపు కార్డులతో సరిచూసుకున్న మీదటే, మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కాగా, జిల్లాలో 77.49 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 12,833 మంది అభ్యర్థులకు గాను 9,945 మంది పరీక్ష రాయగా, 2,888 మంది గైర్హాజరయ్యారని వివరించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని స్ట్రాంగ్ రూమ్ నుంచి కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ ఆయా రూట్ల వారీగా ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు తరలించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష కొనసాగగా, పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థుల ఓ.ఎం.ఆర్ షీట్లు, ఇతర మెటీరియల్ ను నిబంధనలకు అనుగుణంగా సీల్ వేసి, పోలీస్ ఎస్కార్ట్ నడుమ తిరిగి స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. ఈ ప్రక్రియను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించారు. పలు పరీక్షా కేంద్రాలను సైతం తనిఖీ చేశారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగానే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా ప్రిలిమ్స్ పరీక్షలు ముగిసాయి. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. కలెక్టర్ సూచనల మేరకు అభ్యర్థులకు ఉపయుక్తంగా ఉండేలా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద సమగ్ర వివరాలను, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలను క్షుణ్ణంగా తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# అట్టహాసంగా పద్మశాలి పరిణయ వధూవరుల పరిచయ వేదిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా పద్మశాలి మహిళా సంఘం, పద్మశాలి ఆత్మీయ సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాదు నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో "పద్మశాలి పరిణయ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి వధూవరులు హాజరై తమను తాము పరిచయం చేసుకున్నారు. తమకు ఎలాంటి జీవిత భాగస్వామి కావాలో చెప్పారు. కార్యక్రమానికి హాజరుకాని వారి వివరాలను పోటోలతో పాటు స్క్రీన్ పై ప్రదర్శించారు. వధూవరుల తల్లిదండ్రులు అమ్మాయి అబ్బాయిల వివరాలను నమోదు చేసుకున్నారు. కొందరు వరులు తమకు మంచి గుణగణాలున్న అమ్మాయిలు కావాలని కట్నం అవసరం లేదని పేర్కొనడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి మాట్లాడుతూ పెండ్లి సంబంధాల కోసం తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రహించి పరిచయ వేదిక కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా సామూహిక వివాహాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, పరిచయ వేదిక చైర్మెన్ గుజ్జ రాజేశ్వరి, పద్మశాలి ఆత్మీయ సేవా సమితి అధ్యక్షుడు రాపెల్లి గురుచరణ్, జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హనుమాండ్లు,ప్రధాన కార్యదర్శి అవదూత దశరథం, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతల గంగాదాస్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుడ్ల చంద్రబాగ, పద్మశాలి పరిణయ వధూవరుల పరిచ వేదిక కన్వీనర్ బింగి మోహన్, కో కన్వీనర్ బండి నరహరి, నగర సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య, పద్మశాలి యువజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్, అధ్యక్షులు మెరుగు నాగరాజు, ఉపాధ్యక్షులు గంట్యాల వెంకట్ నర్సయ్య, సంఘం ప్రతినిధులు దాసరి గుండయ్య, నల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ముమ్మరంగా వాహనాల తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి పైన పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. రోడ్డు నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపే వారికి జరిమానాలు విధించారు. లైసెన్స్, హెల్మెట్ లేకుండా ఎవరు వాహనాలు నడిపిన సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని వారు సూచించారు. ఆటోలలో కెపాసిటీ మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
10-06-2023
3

# కేంద్రానికి మిగులు సాయం....

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
తన వద్ద ఏర్పడిన మిగులును భారత రిజర్వు బ్యాంకు డివిడెండ్ రూపంలో కేంద్ర ప్రభుత్వానికి అందిస్తుంది.గడచిన ఆరేళ్లలో అత్యధిక మొత్తాన్ని ఈ ఏడాది ఒదించనుంది.కొత్త ప్రభుత్వానికి ఇది ఎంతగానో అక్కరకొస్తుంది.భారత రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) 2023-24 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వానికి రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను సమర్పించనుంది. ప్రభుత్వ ఆదాయంకన్నా వ్యయం ఎక్కువైనప్పుడు ఏర్పడే ద్రవ్య లోటును చాలావరకు పూడ్చడానికి ఈ డివిడెండ్ ఉపయోగపడుతుంది.2018-19 తరవాత ఆర్‌బీఐ పెద్ద మొత్తాన్ని డివిడెండ్‌గా ప్రభుత్వానికి అందించడం ఇదే ప్రథమం.2018-19లో ఆర్‌బీఐ ఇచ్చిన డివిడెండ్ రూ.1.76 లక్షల కోట్లు.ఆర్‌బీఐకి వివిధ మార్గాల్లో ఆదాయం పెరిగినప్పుడు అధిక డివిడెండ్ చెల్లించడం వీలవుతుంది. అంచనాకు మించి...స్వదేశీ, విదేశీ సెక్యూరిటీల నుంచి ఆర్‌బీఐకి వడ్డీ రూపంలో అధిక ఆదాయం సమ కూరడం వల్ల ఎక్కువ డివిడెండ్‌ను చెల్లించ గలుగు తోందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) పరిశోధనా నివేదిక వెల్లడించింది. బ్యాంకుల వద్ద ఎక్కువ నగదు పేరుకు పోయినప్పుడు ఆ అదనపు నిధులను స్టాండర్డ్ డిపాజిట్ పథకం (ఎస్‌డీఎఫ్)లో జమ చేయాలని ఆర్‌బీఐ ఆదేశిస్తుంది. ,ద్రవ్యోల్బణం కట్టడికి ఇది ఉపకరిస్తుంది.గడచిన 365 రోజుల్లో 259 రోజులపాటు ఆర్‌బీఐ ఇలా అదనపు నిధులను స్వీకరిస్తూనే ఉంది.బంగారం ధర పెరగడం వల్ల ఆర్‌బీఐ పుత్తడి నిల్వల విలువ పెరిగి అధిక డివిడెండ్ చెల్లింపునకు తోడ్పడింది.ఆర్‌బీఐతో పాటు ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్థిక సంస్థలు,ఆర్థికేతర ప్రభుత్వ రంగ కంపెనీల నుంచి ఈ సంవత్సరం రూ.1.5 లక్షల కోట్ల డివిడెండ్ వస్తుందని కేంద్రం అంచనా వేసుకుంది. ఆశించిన దానికన్నా 40శాతం ఎక్కువ డివిడెండ్ వచ్చింది.ఇది ఏయే మార్గాల్లో లభించిందో ప్రభుత్వం ఇంకా వివరించాల్సి ఉంది.విదేశీ ఆస్తులపై ఎక్కువ ఆదాయం వచ్చిందని స్పష్టమవుతోంది. 2025 మార్చితో అంతమయ్యే ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీలో 5.1శాతం లోటు ఏర్పడుతుందని ఫిచ్ రేటింగ్స్ సంస్థ అంచనా వేసింది.ఆదాయంకన్నా వ్యయం ఎక్కువైన ఫలితమిది.ఆర్‌బీఐ నుంచి లభించిన అధిక డివిడెండ్‌తో ఈ లోటును తగ్గించుకోవచ్చు.2026కల్లా లోటును జీడీపీలో 4.5శాతానికి తగ్గించాలని కేంద్రం లక్షిస్తోంది.ఆర్‌బీఐ నిధులు ఇందుకు అక్కరకొస్తాయి.ఆర్‌బీఐ చెల్లిస్తున్న డివిడెండ్ భారత జీడీపీలో 0.6శాతానికి సమానం.2025 బడ్జెట్లో ఈ డివిడెండ్ 0.3శాతంగా ఉంటుందని అంచనా వేసినా-చివరకు అంతకు రెట్టింపు నిధులు అందబోతున్నాయి.లోటును తగ్గించు కోవడంతో పాటు ఆదాయ వృద్ధికి తోడ్పడే ఆర్థిక సంస్కరణలను చేపడితే భారత్ రుణ రేటింగ్ పెరుగుతుంది. ఎన్నికల తరవాత కొత్త ప్రభుత్వం సమర్పించబోయే బడ్జెట్లో ఆర్బీఐ డివిడెండ్‌ను రోడ్లు, రేవులు,విద్యుత్ కేంద్రాల వంటి మౌలిక వసతుల నిర్మాణ, విస్తరణలకు ఉపయోగించవచ్చు. దీనివల్ల ద్రవ్య లోటు ప్రస్తుతానికి యథాతథంగా కొనసాగినా దేశ ఆర్థిక ప్రగతికి మున్ముందు గట్టి పునాది పడుతుంది., లేదంటే ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ తదితర మార్గాల్లో ఆశించిన ఆదాయం లభించకపోయినా,అనుకోని ఖర్చులు మీదపడినా తట్టుకోవడానికి ఆర్‌బీఐ అదనపు నిధులు ఉపయోగపడతాయి.జీడీపీ లోటును 5.1శాతంకన్నా తక్కువగా ఉంచడానికీ ఇవి ఉపకరిస్తాయి.ఏతావతా ఆర్‌బీఐ నిధుల వినియోగానికి ఏ మార్గాన్ని ఎంచుకుంటారు అనేదాన్నిబట్టి కొత్త ప్రభుత్వ మధ్యకాలిక ఆర్థిక ప్రాధాన్యాలేమిటో తెలుసుకోవచ్చు.

భవిష్యత్తులోనూ ఇలాగేనా? ఆర్‌బీఐ నిధులతో ద్రవ్య లోటును తగ్గించుకుంటే భారత ప్రభుత్వ రుణ పరపతి మెరుగు పడుతుంది.దీనివల్ల ద్రవ్య లోటు జీడీపీలో 0.3శాతానికి పరిమిత మవుతుందని సిటీ రీసెర్చ్‌కు చెందిన సమీరన్ చక్రవర్తి అంచనా వేశారు.అదే జరిగితే బాండ్ మార్కెట్లకు దన్ను లభిస్తుంది.లేదా మౌలిక వసతుల నిర్మాణ, విస్తరణలకు ఆర్‌బీఐ నిధులను ఉపయోగిస్తే జీడీపీ పెరుగుతుంది.ఆయా పథకాలపై అధిక నిధులను ఖర్చుచేస్తే దేశంలో ఆర్థిక కార్యకలాపాలకు,దానితోపాటే అభివృద్ధికి ఊతం లభిస్తుంది.దీన్ని షేర్ మార్కెట్ స్వాగతిస్తుంది.భవి ష్యత్తులోనూ ఆర్‌బీఐ అధిక డివిడెండ్‌ను అందిస్తుందా అన్నది చాలా అంశాలపై ఆధారపడి ఉంటుంది.ముఖ్యంగా భారతీయ కరెన్సీ విలువలో వచ్చే హెచ్చు తగ్గులు, రిజర్వు బ్యాంకు వద్దనున్న ఆస్తులపై వచ్చే లాభాలు డివిడెండ్‌ను నిర్ణయిస్తాయి.ఆర్‌బీఐ తన వద్ద ఎంతమేరకు బఫర్ నిధులను ఉంచుకొంటుందనే అంశమూ ప్రాధాన్యం వహిస్తుంది.ఏది ఏమైనా ఆర్‌బీఐ డివిడెండ్లు ఇకముందూ అధిక స్థాయిలో కొనసాగుతాయనే నమ్మకం లేదని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేసింది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్‌కు అవార్డుల పంట

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
2023-24 సంవత్సరానికి గానూ ఉత్తమ సేవలందించిన లయన్స్ క్లబ్ లకు ఆదివారం నిజామాబాదు నగర శివారులోని అమృత గార్డెన్స్ లో లయన్స్ డిస్ట్రిక్ట్ 320 డి ఆద్వర్యంలో జిల్లా గవర్నర్ లక్ష్మి జిల్లా స్థాయి అవార్డులు ప్రధానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ కు అత్యుత్తమ క్లబ్ అవార్డు దక్కింది. ఉత్తమ అధ్యక్షులుగా జిల్కర్ విజయానంద్, కార్యదర్శిగా చింతల గంగాదాస్, జోన్ ఆఫీసర్ గా రమేష్ బాబులకు అవార్డులు వచ్చాయి. ఇందూరు క్లబ్ కు చెందిన జిల్లా కేబినెట్ ఆఫీసర్లు దీకొండ యాదగిరి, పి. లక్ష్మి నారాయణ, కరిపె రవీందర్, బి. గురుప్రసాద్, టి. సత్యనారాయణలు వివిధ విభాగాలలో అవార్డులు కైవసం చేసుకున్నారు. వీటితో పాటు ఉమెన్ ఎంపవర్మెంట్,పేషెంట్ సపోర్ట్, హంగర్ రిలీఫ్, స్కూల్ సపోర్ట్,అవేర్ నెస్ కార్యక్రమాల నిర్వహణ తదితర సేవా విభాగాల్లో ఇందూరు క్లబ్ కు అవార్డులు దక్కాయి.కార్యక్రమంలో లయన్స్ జిల్లా అదనపు గవర్నర్లు నగేష్, అమర్నాథ్, ఇందూర్ క్లబ్ ప్రతినిధులు విజయానంద్, యాదగిరి, లక్ష్మినారాయణ, రమేష్ బాబు, కరిపె రవీందర్, గంగాదాస్,భజరంగ్ దేవల్, గర్దాస్ శంకర్ పాల్గొన్నారు.



## రామోజీరావు మరణం
## సమాజానికి తీరని లోటు ఏనుగు రవీందర్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మరణం తెలుగు రాష్ట్రాలకు సమాజానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా సమాచార రంగంలో ఈటీవీ ద్వారా ఎన్నో కారక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరిచిన మహా నీయుడు రామోజీరావుని ఆశయాలకు అనుగుణంగా జర్నలిస్టులు నడపాలన్నారు .రామోజీరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని, తెలియజేశారు.

## కుల వివక్షపై జిల్లా సదస్సును విజయవంతం చేయండి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
కుల వివక్ష పై, సామాజిక అంశాలపై జులై 7న నిర్వహించు జిల్లా సదస్సుకు జిల్లాలోని ప్రజలు, దళితులు, దళిత మేధావులు సహకరించి, పెద్ద ఎత్తున తరలివచ్చి, విజయవంతం చేయాలని కుల వివక్షణ పోరాట సమితి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ ఆదివారం మంచిర్యాల పట్టణంలోని చార్వాక ట్రస్ట్ హాల్లో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాజేశం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కెపివిఎస్ 25 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా హొటల్లో రెండు గ్లాసుల పద్ధతిని లేకుండా చేసుకున్నామని తెలిపారు. కుల దురహంకార హత్యలపై బాధితుల పక్షాన పోరాటం చేసి, బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని పోరాటం చేసి, వారికి అండగా ఉండడం జరిగిందని గుర్తు చేశారు. దళితులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని పోరాడి, 101 యూనిట్ల ఉచిత విద్యుత్ సాధించుకున్నామన్నారు. జిల్లాలో దళితులపై అగ్రకులాలు చేసిన దాడులకు వ్యతిరేకంగా పోరాడి, వారిపై కేసులు నమోదు చేయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే తదితర మహనీయుల విగ్రహాలపై దాడులు జరిగినప్పుడు, నిందితులను శిక్షించాలని పోరాటాలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నేటికీ దళితులపై, గిరిజనులపై రోజురోజుకు కుల వివక్ష, అంటరానితనం కొనసాగుతుందని, ప్రజల పక్షాన, ప్రభుత్వాలతో పోరాటాలు చేసి, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మరిన్ని ఉద్యమాలు నిర్వహించడం కోసం గ్రామస్థాయి నుండి కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు దుర్గం నాన్నయ్య, దమ్మాల రాములు, జిమ్మిడి కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 పై సమావేశం



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
నిజామాబాద్ పట్టణంలోని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డైరెక్టర్ ఎం. ఏ. సలీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని చాలావరకు ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వ అధికారులు ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజులలో సంబంధిత శాఖ వారిచే సమాచారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అదే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 12 అక్టోబర్ 2005లో వచ్చిన ఈ మహొత్తరమైన చట్టం పేదవాడికి ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు సెక్షన్ 6 (1) ప్రకారంగా ప్రతీ భారత పౌరుడు తమకు కావాల్సిన సమాచారాన్ని సంబంధిత అధికారులచే ఉచితంగా పొందవచ్చు అని అన్నారు.అలాగే త్వరలోనే నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో కమిటీలు నిర్వహించి,ఆయా మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించి.ప్రజలను చైతన్య వంతులుగా చేయడంలో తమ కమిటీ ముందుంటుందని అన్నారు.అలాగే ఆసక్తిగల యువతీ,యువకులు ఈ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీలో సభ్యులుగా చేయవచ్చు అని మరింత పూర్తి సమాచారం కొరకు సమాచారా హాక్కు చట్టం పరిరక్షణ కమిటీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షున్ని సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల శేఖర్, పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ పార్కును సందర్శించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**
బాన్సువాడ పట్టణంలోని పీఎస్ఆర్ మల్టీ జనరేషన్ పార్కును మాజీ శాసనసభాపతి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం రాత్రి సందర్శించారు. పార్క్ స్థితిగతులను పరిశీలించారు. పర్యటకులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, రైతుబంధు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, మాజీ బాన్సువాడ ఏఎంసీ చైర్మన్ నార్ల రవీందర్ గుప్తా, నాయకులు వెంకటరామిరెడ్డి, పిట్ల శ్రీధర్, దావూద్ ,నార్ల ఉదయ్, తదితరులు, పాల్గొన్నారు.

## తిప్పాపూర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
బిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ లో పూర్వ విద్యార్థులు,ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 2003-2004 సంవత్సరంకు చెందిన పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల పూర్వ విద్యార్థులు, 20 సంవత్సరాల తర్వాత ఒక్కచోటికి చేరుకొని తమ అనుభూతులను పంచుకున్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం నృత్యాలతో అలరించారు

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**



ఆదివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకు అను గుణంగా గ్రూప్-1 ప్రిలి మినరీ పరీక్షను జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ నిర్వహించామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు జిల్లాలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గ్రూప్-1 ప్రిలి మినరీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని అన్నారు జిల్లాలో మొత్తం 3,912 మందికి గాను 10పరీక్ష కేంద్రాల్లో 3,125 మంది పరీక్షకు హాజరైనారు. 787 మంది అభ్యర్థులు గైహాజరైనరని హాజరు శాతం 79.88% గా నమోదు అయినదని కలెక్టర్ తెలిపారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షలలో మెరిసిన సింగపూర్ విద్యార్థి

**శంకర్ పల్లి.**



జాతీయస్థాయిలో పేరుందిన విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించేందుకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష ఫలితాల్లో శంకరపల్లి మున్సిపల్ సింగపూర్ వార్డుకు చెందిన మర్రి రోహిత్ రెడ్డి సత్తా చార్చాడు. నిన్న విడుదలైనటువంటి జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాల్లో రోహిత్ రెడ్డి 2672 ర్యాంకును సాధించాడు. సింగాపురం వార్డుకు చెందిన మర్రి అంజిరెడ్డి వరలక్ష్మి ల కుమారుడు జాతీయస్థాయిలో 2672 ర్యాంకు సాధించి అందర్నీ అబ్బురపరిచాడు. కూకట్పల్లి లోని శ్రీ చైతన్య ప్రతిభ క్యాంపస్ లో ద్వితీయ సంవత్సరం పూర్తి చేసి గత నెల లో జరిగిన జై అడ్వాన్సుడ్ పరీక్ష రాశాడు. ఇంటర్మీడియట్ లో 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించాడు. ఈ విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సంపాదించినందుకు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించడం జరిగింది. అలాగే కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించడం జరిగింది.

## ప్రజావాణి పున: ప్రారంభం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**




పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుంచి యధావిధిగా కొనసాగుతుందని ,ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని,ఇకపై ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజలు నేరుగా వచ్చి తమ తమ సమస్యల్ని అని,ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మెదక్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా పాత్రికేయుడు ఎండి ఖాసీం జన్మదిన వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పట్టణంలో ప్రముఖ దినపత్రికలో పాత్రికేయుడిగా విధులు నిర్వ హిస్తున్న పట్టణానికి చెందిన రిపోర్టర్ మహ్మద్ ఖాసీం జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి పాత్రికేయులు, కుటుంబ సభ్యులు, మిత్రులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆయనచే కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మడ్డి వేణుగోపాల్, ఎండి హుస్సేన్, జాడ క్రాంతి కుమార్, మిత్రులు పైడిపల్లి శ్రీకాంత్, దేగల రాజేష్, ఎండి ఉమర్, ఖాసీం కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
10-06-2023


# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావుకు ఘన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఈనాడు సంస్థల అధిపతి, దివంగత చెరుకూరి రామోజీరావు కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ, పత్రిక రంగం, ఎలక్ట్రానిక్ మీడియా రంగం, చలనచిత్ర రంగం, ఆర్థిక రంగాలలో ఎంతో మందికి అవకాశాలు కల్పించిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని, దేశంలో ఎడిటర్స్ గిల్డ్ చైర్మన్ గా వ్యవహరించి, పద్మవిభూషణ్ బిరుదు గ్రహించిన మహనీయుడిని కొనియాడారు. రామోజీ ఫిలిం సిటీని స్థాపించి, తెలుగు సినీ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించి పెట్టారని తెలిపారు. ఈనాడు, ఈటీవీ మీడియా సామ్రాజ్యాధినేత, భారతీయ సినిమా దిగ్గజం అయినటువంటి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదన్నారు. చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమకు రామోజీరావు చేసిన సేవలు చరిత్రపుటలో సువర్ణ అక్షరాలతో లిఖించబడతాయన్నారు. ఎన్నో ఏళ్ల నుండి ఇప్పటివరకు ఈటీవీలో ధమ్ రిధమ్, ఢీ వంటి డాన్స్ షోలు, జబర్దస్త్ వంటి కామెడీ షోలు నిర్వహించి, ఎంతో మంది గ్రామీణ, పట్టణ కళాకారులకు వేదికనిచ్చిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. ఆ మహనీయుడి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే అడ్డుకుంటాం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ విక్రయాలు చేపడితే అడ్డుకుంటామని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ గౌడ్ అన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ,పాఠ్యపుస్తకాల పేరుతో వ్యాపారం నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు.

## గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ పరిశీలించారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో నిజామాబాదు పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ వివిధ కళాశాలల లో ఏర్పాటు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. 41 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.

## గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సిపి



టైమ్స్ ఆఫ్ వార్త,మంచిర్యాల జిల్లా ప్రతినిధి./ మందమర్రి:-

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను ఆదివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పరీక్ష అనంతరం ఎగ్జామ్ షీట్స్ లను స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.మందమర్రిలో సజావుగా గ్రూప్ 1 పరీక్షలు మందమర్రిలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా సాగాయి. గ్రూప్ పరీక్ష నేపథ్యంలో పట్టణంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేశారు. గ్రూప్ 1 పరీక్షల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మండల తహాశీల్దార్ చంద్రశేఖర్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు తనిఖీ చేశారు.

## నీట్ స్కామ్ పై పార్లమెంటులో ప్రశ్నిస్తాం: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(నీట్) లో జరిగిన అవకతవకలపై రాహుల్ గాంధీ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పార్లమెంటులో విద్యార్థుల గళంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. ఇటీవల మెడికల్ కోర్సుల కోసం నిర్వహించిన నీట్-యూజి పరీక్ష 2024లో 67 మందికి ప్రథమ ర్యాంకు రావడంపై స్పందిస్తూ పేపర్ లీకేజీ సమస్యల నుంచి విద్యార్థులకు విముక్తి కల్పిస్తామన్నారు. ఇందుకు కాంగ్రెస్ బలమైన ప్రణాళిక రూపొందించిందని ఎక్స్ లో ట్వీట్ చేశారు. ' ప్రధాని నరేంద్ర మోడీ ఇంకా ప్రమాణ స్వీకారం చేయక ముందే స్కామ్ కారణంగా 24 లక్షలకు పైగా విద్యార్థులు, వారి కుటుంబాలు నష్టపోయారన్నారు. ఒకే పరీక్ష కేంద్రంలో ఆరుగురు విద్యార్థులు టాప్ స్కోర్ సాధించారు. అంతేకాక చాలా మంది విద్యార్థులు సాంకేతికంగా సాధ్యం కానీ అనూహ్య మార్కులు సాధించారని విమర్శించారు.

## ఆనంద నిలయంలో ఘనంగా అడ్వకేట్ గోలి కృష్ణ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీ నగర్లో గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనాథ పిల్లలు, వయో వృద్ధుల ఆశ్రమమైన ఆనంద నిలయంలో మంచిర్యాల కు చెందిన ప్రముఖ అడ్వకేట్ గోలి కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి కృష్ణ, గోలి శృతి దంపతులు ఆనంద నిలయానికి 9 వేల రూపాయల విలువ గల నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, గోలి కృష్ణ, గోలి శృతి దంపతులు వారి వేడుకలలో భాగంగా సొసైటీకి సహకారం అందిస్తున్నారని గుర్తు చేశారు. గతంలో పేద కుటుంబాలకు చెందిన తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా మందులు ఉచితంగా అందించారని, అదేవిధంగా వృద్ధులకు నిత్యావసర సరుకులతో పాటు వారికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు సైతం అందజేశారని తెలిపారు. సొసైటీకి వారు అందిస్తున్న వారు సహాయ సహకారాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ గోలి శృతి మాట్లాడుతూ, పిల్లలకు, వృద్ధులకు ఎలాంటి వైద్య సేవలైనా ఉచితంగా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అడ్వకేట్ గోలి కృష్ణ, డాక్టర్ గోలి శృతి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తులను అందజేసిన డిఆర్డీఏ పిడి





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతీ ఒక్క విద్యార్థికి ఉచితంగా మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు ప్రభుత్వం అందజేస్తుందని ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని డిఆర్డీఏ పిడి సాయగౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు ఎడపల్లి మండలంలోని జానకంపేట్, నెహ్రూనగర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్దులకు ప్రభుత్వం అందజేసే ఏకరూప దుస్తులను ఆదివారం డిఆర్డిఏ పిడి సాయగౌడ్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ డిఏపిడి సాయగౌడ్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్దులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ బడుల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన అందిస్తారని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో సరైన విద్యర్హత లేని ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని కావున విద్యార్దుల తల్లి తండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల ఐకెపి ఎపిఎం సాయిలు, వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, జాన్కంపేట్ ఎంపిటీసీ మంద సంజీవ్, ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, గ్రామాల వివోఏలు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ 2024 ఫలితాల అవకతవకలపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలి



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నీట్ 2024 పరీక్ష ఫలితాలపై పరీక్ష ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకై ఫలితాల్లో స్కామ్ జరిగినట్లుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆరోపిస్తున్నరని,ఒకే పరీక్ష కేంద్రంలో ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంపై అనుమానాలు వ్యక్తం అయితున్నాయని,ఒక్కో పరీక్ష పత్రం లెకేజీలో లక్షల రూపాయలు చేతులు మారాయని, లక్షలాదిమంది జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని,ఒకే పరీక్ష కేంద్రంలో 67 మందికి ఎలా టాప్ ర్యాంకులు ఎలా వస్తాయని,సుప్రీంకోర్టులో కూడా పలు పిటిషన్లు దాఖలు అయ్యాయని,నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 14న విడుదల చేయాల్సింది ఎన్నికల ఫలితాల రోజే నాలుగున ఎందుకు విడుదల చేశారని,చూస్తే ఫలితాల్లో జరిగాయన్నారు. కావున సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్,దేవిక జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్,మహేష్ పాల్గొన్నారు.

## బాన్సువాడలో బిజెపి నాయకుల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం రాత్రి బిజెపి నాయకులు టపాకాయలు కాల్చి, మిఠా యిలు తినిపించుకొని సంబరాలు జరి పారు. బిజెపి నాయకులు మాట్లా డుతూ దేశ ప్రజల కేంద్రంలో నరేంద్ర మోడీని ప్రధానిగా గెలిపించాలని,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్లు ప్రమాణ స్వీకారం చేయడం తెలంగాణ ప్రజలకు బిజెపి ఇచ్చిన గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ బిజెపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో వసంత ట్రాన్స్పోర్ట్ కేంద్రం ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేసిన శాసనసభ్యులు మదుల సామెల్

### ప్రోపరేటర్ ఓరుగంటి సుభాష్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి వ్యాపారవేత్తలకు రవాణా సౌకర్యాలు అభివృద్ధి కావాలంటే ట్రాన్స్పోర్ట్ సంస్థలు మన మున్సిపాలిటీ కేంద్రంలో ట్రాన్స్పోర్ట్ రంగంలో ముందంజలో ఉన్నట్లయితే ప్రతిరోజు హైదరాబాదు నుండి తిరుమలగిరి కి వరంగల్ నుండి తిరుమలగిరి కి పలు జిల్లాలో సరిహద్దుల నుండి కూడా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి ప్రతిరోజు వసంత ట్రాన్స్పోర్ట్ కేంద్రం వద్దకు పలు రంగాల వ్యాపారస్తులకు ప్రతిరోజు హైదరాబాదులో ఖరీదుచేసిన సరుకులను ఆ రోజే ఈ ట్రాన్స్పోర్ట్ ద్వారా పలు వ్యాపారవేత్తల షాపులకు సరుకులను అందివ్వడం జరుగుతుందన్నారు,కావున తిరుమలగిరిలో ముందు ముందు అనేక కంపెనీలను రప్పించి అభివృద్ధి చేస్తానని తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని వ్యాపారవేత్తలకు అనునిత్యం కృషి చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్యలు ఉన్న నా వద్దకు వచ్చి చెప్పి ఆ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెలుసోజు నరేష్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ లక్ష్మయ్య ఓరుగంటి సత్యనారాయణ పలువురు వ్యాపారవేత్తలు పలు గ్రామాల సర్పంచ్లు మాజీ సర్పంచ్లు తిరుమలగిరి పట్టణ పలు వ్యాపార రంగ సంస్థలసభ్యులు పాల్గొన్నారు.

## బడిబాటలో ప్రభుత్వ పాఠశాలలపై ఇంటింటికి ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బడిబాట కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) ఉపా ధ్యాయులు ఆదివారం రాకాసిపేటలోని గాంధీ నగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల పై అవ గాహన కల్పిస్తూ ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాచప్ప మాట్లా డుతూ విద్యార్థులు ప్రైవేటు పాఠ శాలలో కాకుండా ప్రభుత్వ పాఠ శాలలో చేరి చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠ శాలలో నాణ్యమైన విద్య, ఉచితంగా దుస్తులు ,మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వసీం సుల్తానా పాల్గొన్నారు .





## రామోజీరావుకు ఎడపల్లి జర్నలిస్టుల నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు కన్ను మూయడం పట్ల ఎడపల్లి మండల జర్నలిస్టులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన స్మృతికి ఎడపల్లి మండల జర్నలిస్టులు నివాళులు అర్పించారు. అర్ధశతాబ్దం పాటు అక్షరాలతో వార్తా ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించిన శక్తని తెలుగు వాఙ్మయానికి కొమ్ముకాసిన రామోజీరావు మరణం దిగ్భ్రాంతి కలిగించిందని జర్నలిస్టులు పేర్కొన్నారు. రామోజీరావు మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనీకుడని జర్నలిజం, సినీ రంగాలపై చెరగని ముద్ర వేశారన్నారు. మీడియాలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పారని సంతాప సందేశంలో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా జాయింట్ సెక్రటరీ నాగరాజు, జర్నలిస్టులు సాయిరెడ్డి, ఓం ప్రకాష్, అబ్బులు, రవికుమార్, టీయూడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా ఈసీ సభ్యుడు విజయ్ గౌడ్, శేఖర్ గౌడ్, భుజంగ లింగం, గట్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

### మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి ( బైండ్ల లక్ష్మణ్ )



మెదక్ పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధార్థ మోడల్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిజిపీఎస్సీ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ -1ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల హాజరును,పరీక్ష కేంద్రంలోని సీసీటీవీల పనితీరును చూశారు. రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రంలో ఉన్న మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని ఇన్విజిరేటర్లరకు సూచించారు. 144 సెక్షన్ అమలును, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట చీఫ్ సూపరెంటెండెంట్లు, ఇన్విజిలేటర్లు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు తదితరులున్నారు.

## నీట్ పరీక్ష లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అంజలి, కార్యదర్శి, రఘురాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నీట్ పరీక్ష లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, మే 5న పరీక్ష జరిగిందని, దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని అన్నారు. దీంతో విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందన్నారు. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేతవిచారణ జరిపించాలని అంజలి, రఘురాం డిమాండ్ చేశారు.

## భారత్‌లో కెనడా ఇంటెలిజెన్స్ చీఫ్ అప్రకటిత పర్యటనలు

**న్యూఢిల్లీ:** ఖలిస్థాన్ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జార్ హత్యపై తమ దర్యాప్తులో వెలువడిన సమాచారాన్ని భారత్‌కు తెలియజేసేందుకు కెనడా ఇంటెలిజెన్స్ చీఫ్ డేవిడ్ విగ్నోల్ట్ భారత్‌లో ఫిబ్రవరి, మార్చిలో రెండుసార్లు పర్యటించారు. నిజ్జర్ హత్య వెనుక భారత్ ఏజెంట్ల హస్తం ఉందని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో గత సెప్టెంబర్‌లో ఆరోపించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కెనడా, భారత్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఆరోపణలను భారత్ కొట్టి పారేసింది. ఈ నేపథ్యంలో విగ్నోల్డ్ సమాచారాన్ని పంచుకునేందుకు భారత్‌లో అప్రకటితంగా రెండుసార్లు పర్యటించారు. ఈ కేసులో అనుమానితులైన ముగ్గురు భారతీయులను అరెస్ట్ చేసే ముందు విగ్నోల్ట్ పర్యటన జరిగింది. వాస్తవాలు, జవాజుదారీతనానికి కెనడా ప్రాధాన్యం ఇస్తుందని, అందువల్ల రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ (ఆర్‌సిఎంపి) సాగిస్తున్న స్వతంత్ర దర్యాప్తుపై

# కొలువైన మోదీ ప్రభుత్వం...





(మొదటి పేజీ తరువాయి)..

గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, నరసాపురం శ్రీనివాస వర్మ ప్రమాణస్వీకారం చేశారు. ఇక తెలంగాణ నుంచి బీజేపీ ఎంపీలు జీ.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌లు ప్రమాణం చేశారు.





### హాజరైన మల్లికార్జున ఖర్గే..

ప్రధాని మోదీ 3.0 ప్రభుత్వ ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఈ కార్యక్రమానికి హాజరవడం తన బాధ్యత అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలకు చెందిన పలువురు ప్రతిపక్ష పార్టీల నేతలకు ఆహ్వానాలు అందినప్పటికీ వారి హాజరుకాలేదు.

### అతిథులుగా ఏడు దేశాల అధినేతలు..

ఏడు దేశాల అధినేతల అతిథులుగా విచ్చేశారు. పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్, నేపాల్, మారిషస్, ఫిలిప్పైన్స్ దేశాల నుంచి విచ్చేశారు. మొత్తం 8,000 మంది అతిథులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారని అంచనాగా ఉంది. కాగా ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి 293 సీట్లు సాధించింది. బీజేపీకి 240 స్థానాలు గెలవగా మిగతా సీట్లు మిత్ర పక్షాలకు వచ్చాయి. కాగా ప్రభుత్వ ఏర్పాటుకు మేజిగ్ ఫిగర్ 272గా ఉన్న విషయం తెలిసిందే.

## పాలన పరుగులు తీయాలి

(మొదటి పేజీ తరువాయి)..

సాగర్ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేశారనీ, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని డిప్యూటీ సీఎం కార్యాలయం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 12న సీతారామ సాగునీటి ప్రాజెక్టు, వైరా రిజర్వాయర్‌కు సాగర్ కాల్వ అనుసంధానం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సాగునీటి సరఫరా అంశాలను సమీక్షించనున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వైరా రిజర్వాయర్‌కు సాగునీటిని మళ్లించేందుకు ఎన్నికల కోడ్‌కు ముందే రూ.75 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్టు డిప్యూటీ సీఎం కార్యాలయం తెలిపింది. 13న జరిగే సమీక్షలో సాగునీటి ప్రాజెక్టు పనులు, వాటి ప్రగతిని తెలుసుకుంటారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ఆయా ప్రాజెక్టుల వద్దకు క్షేత్రస్థాయి పర్యటన చేపడతారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పరిధిలో దుమ్ముగూడెం నుంచి జూలూరుపాడువరకు జరుగుతున్న పనులు, ఏనుకూరు నుంచి వైరా రిజర్వాయర్‌కు నాగార్జునసాగర్ ఎడమ కాలువను లింక్ చేయడం వంటి పనులను వారు పరిశీలిస్తారు. అలాగే మన ఊరు- మనబడి, వివిధ సంక్షేమ పథకాల అమలును సైతం పరిశీలిస్తారు.

## ప్రశాంతంగా గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)..

### జగిత్యాలలో అభ్యర్థుల ఆందోళన




గ్రూప్1 పరీక్ష సందర్భంగా జగిత్యాల పట్టణంలో పరీక్షా కేంద్రం ముందు అభ్యర్థులు ఆందోళనకు ది గారు. అరగంట సమయం ఉన్నా 5 నిమిషాలు మాత్రమే ఉందని ఇన్విజిలేటర్ చెప్పారని, టైం అ యిపోయిందని చెప్పడంతో తొందరలో ఆన్సర్ చేశామని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. పోలీసులు అభ్యర్థులకు సర్దిచెప్పడంతో పరిస్థితి అ దుపులోకి వచ్చింది.

### హైదరాబాద్‌లో..

గ్రూప్1 పరీక్షకు అనుమతించకపోవడంతో నాం పల్లిలోని ఇందిరా ప్రియదర్శిని కాలేజీ వద్ద గ్రూప్1 అభ్యర్థుల ఆందోళన చేశారు. ఎంత బ్రతిమిలాడి న అనుమతించడం లేదని వ్యక్తం చేయడం కనిపించింది. అబిడ్స్ స్టాన్లీ కాలేజ్ వద్ద గ్రూప్1 అభ్యర్థుల ఆందోళనకు దిగారు. ఫోన్‌లు, బ్యాగ్ లు పెట్టేందుకు లాకర్ల సదుపాయం లేక పోవడంతో అ భ్యర్థులు ఆందోళనకు దిగారు. అసలే పరీక్ష సమ యం కావడంతో అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. పోలీసులు వారికి, కాలేజీ యజమాన్యానికి సర్ది చెప్పి అభ్యర్థులను లోపలికి పంపించారు.

### నిమిషం నిబంధనతో నో ఎంట్రీ

గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష సందర్భంగా పరీక్ష కేం ద్రాల్లో ఉదయం 10గం.ల వరకే అనుమతిస్తామని టిజిపిఎస్సి చెప్పడంతో అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. సెంటర్ల వద్ద భా రీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరిని చెక్ చే సిన తర్వాతే లోనికి అనుమతించాఉ. రాష్ట్ర వ్యాప్తం గా కొన్ని సెంటర్ల వద్ద కొంత మంది అభ్యర్థులు ఆ లస్యంగా రావడంతో పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించలేదు. దీంతో వారు నిరాశతో వెనుతిరిగారు. సిద్దిపేట డిగ్రీ కాలేజీ సెంటర్ వద్ద నిర్ణీత సమయానికి నిముషం ఆలస్యంగా వచ్చిన పది మంది అభ్యర్థుల ను అధికారులు అనుమతించలేదు. కరీంనగర్ జి ల్లా కేంద్రంలోని ఉమెన్స్ కళాశాల సెంటర్‌కి ఆలస్యంగా వచ్చిన అభ్యర్థిని అధికారులు లోపలికి అనుమతించలేదు. గోదావరిఖనిలో బాలికల జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రంలో తీగల కావేరీ అనే యువతి 8 నిముషాలు ఆలస్యంగా రావడంతో సిబ్బంది వెనక్కు పంపించారు.

### ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు

గ్రూప్1 ప్రిలిమ్స్ అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్‌టిసి ఆదివారం ప్రత్యేక బస్సులు నడిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 897 పరీక్ష కేంద్రాలకు బస్సులను నడపాలని అధికారులను యాజమాన్యం ఆదేశించింది. హైదరాబాద్ నుంచి జిల్లాలకు శనివారం సాయం త్రం నుంచే ఎంజిబిఎస్, జెబిఎస్, ఉప్పల్, ఎల్‌బి న గర్, ఆరాంఘర్ పాయింట్లనుంచి ఆర్‌టిసి బస్సు సర్వీసులు నడిపింది.

## రామోజీ అంతిమ సంస్కారాలకు హాజరై నివాళులర్పించిన సిపిఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావుకే దక్కుతుందని, తెలుగువారి కీర్తిని దేశస్థాయిలో చాటిన వ్యక్తి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. శనివారం అనారోగ్యంతో కన్నుమూసిన ఈనాడు సంస్థల అధినేత పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీరావు అంతిమ సంస్కారాలు రామోజీ ఫిలిం సిటీ లోని స్మృతి వనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిపిఐ నాయకులు రామోజీరావుకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ స్వయంకృషితో ఉన్నత శిఖరాలను చేరుకున్న రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, జీవితంలో ఎన్ని అవరోధాలు అడ్డంకులు ఎదురైన గొప్ప విజయాలను ఎలా సాధించవచ్చు ఆయన ప్రస్థానం ద్వారా మనం నేర్చుకోవచ్చు అన్నారు. జర్నలిజం సినిమా వినోద రంగాలకు చేసిన సేవల ప్రభావం చిరకాలం ఉంటుందన్నారు. తెలుగు జాతిపై రామోజీరావు వేసిన ముద్ర అనితర సాధ్యమని, తెలుగు పత్రిక ప్రపంచంలో ఆయనది ఒక ప్రత్యేక శకమని, అక్షర యోధుడు ప్రజాపక్షపాతి రామోజీరావు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పరితపించిన మార్గదర్శి అన్నారు. ఆయన లేని లోటు భారత సమాజానికి ఎవరు తీర్చలేనిదని, ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వారు కోరారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటియుసి నాయకులు మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్,సిపిఐ నాయకులు చిత్రా శేఖర్,దాసరి ప్రసాద్,సైదులు అంతిమ సంస్కారం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రకృతి రమణీయతకు ప్రతీకగా నిలిచే తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామని -తెలంగాణ సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం బేగంపేటలో ని హోటల్ హరిత ప్లాజాలో పర్యాటక శాఖ సహకారంతో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో మూడవ సౌతిండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వివాహ వేడుకలకు గమ్యస్థానంగా ఉన్నప్పటికీ హైదరాబాద్, దాని చుట్టుపక్కలా ఫంక్షన్ హాల్స్, కన్వెన్షన్ సెంటగర్లు, రిసార్టుల్లో మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు. హైదరాబాద్‌కు అవతల ఎన్నో సుందరమైన ప్రదేశాలు, పుష్కలమైన వనరులు ఉన్నాయని, చారిత్రక ప్రాముఖ్యత, పచ్చని కొండల నడుమ ఉన్న సాగర తీరం డెస్టినేషన్ వెడ్డింగ్‌కు అనువైన ప్రాంతమని, అలాగే కృష్ణా నదీ తీరాన కొల్లపూర్‌లోని సోమశిల బ్యాక్‌బాటర్ కూడా అద్భుతమైన కేంద్రమని, ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను క ల్పించాల్సిన అవసరముందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మెడికల్, ఎకో టూరిజం, అడ్వెంచర్, స్పిరిచువల్ టూరిజం సహా వివిధ టూరిజం రంగాలపై దృష్టి పెట్టినట్లు వివరించారు. డెస్టినేషన్ వెడ్డింగ్‌లను ప్రోత్సహించడానికి ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యాల ద్వారా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి, పెట్టుబడిదారులను ఆకర్షించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక శాఖ అభివృద్ధితో ఆదాయం పెరగడంతో పాటు యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. డెస్టినేషన్ వెడ్డింగ్ హబ్‌గా, పర్యాటక రంగానికి ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణ స్థానాన్ని మరింత పటిష్టం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండా రమేష్ నాయుడు, పర్యాటక శాఖ డైరెక్టర్ కె. నిఖిల, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, హైటెక్స్ హెడ్ శ్రీకాంత్, శ్రవణ్ మాదిరాజు, టీసీఈఐ కన్వీనరఃవ రామ్ కె ముప్పన, టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్ కో కన్వీనర్లు హిరీష్ రెడ్డి, కుమార్ రాజా, డాక్టర్ సౌరభ్ సురేఖ, సుధాకర్ యకరబడి తదితరులు పాల్గొన్నారు.